క్లుప్తంగా

యువత చదువుతో పాటు క్రీడలపై దృష్టి సారించాలి



నూతన కమిటీ సభ్యులతో అధ్యక్షుడు శోభన్‌బాబు

చిలుకూరు : యువత చదువుతో పాటు క్రీడలపై దృష్టి సారించాలని కబడ్డీ అసోసియేషన్ మండల అధ్యక్షుడు మల్లెపంగు శోభన్‌బాబు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో మండల కబడ్డీ అసోసియేషన్ పూర్తి స్థాయి కమిటీను ఏర్పాటు చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. గ్రామాల్లో యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించేలా వారిని తయారు చేయడమే లక్ష్యంగా పనిచేస్తామని అన్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ ఉపాధ్యక్షుడు అనిల్, దొంగరి సోమయ్య, కె.నవీన్, అశోక్, గణేష్, క్రీడాకారులు, సభ్యులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక



కాంగ్రెస్‌లోకి ఆహ్వానిస్తున్న నాయకులు

మఠంపల్లి : మండలంలోని చౌటపల్లిలో వివిధ పార్టీలకు చెందిన పలువురు నాయకులు ఆయా పార్టీలకు రాజీనామా చేసి ఆదివారం కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి కాంగ్రెస్ మండల నాయకులు ఆదూరి కిషోర్ రెడ్డి పార్టీ కండువాలను కప్పి ఆహ్వానించారు. అనంతరం చౌటపల్లి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు కొండేటి రాంరెడ్డి మాట్లాడారు. గ్రామానికి చెందిన పెద్దమాల (మాలల కులపెద్ద) జంగం పూర్ణతో పాటు వీరాస్వామి, జనార్దన్, ఆదినారాయణ తదితరులు పార్టీలో చేరినట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల పీఏసీఎస్ మాజీ చైర్మన్ దైదా రాయలు, మాజీ సర్పంచ్ కృపానందం, మండల నాయకులు సక్రు నాయక్, మామిడి సోమయ్య, లింగయ్యయాదవ్, సింగారపు శ్రీను తదితరులున్నారు.

లబ్ధిదారుల ఎంపికకు వార్డుసభలు

నేరేడుచర్ల : రాష్ట్ర ప్రభుత్వం అందించనున్న రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల అర్హులైన లబ్ధిదారుల జాబితాను ఎంపిక చేసేందుకు ఈ నెల 21నుంచి 24వతేదీ వరకు వార్డు సభలు నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ యడవల్లి అశోక్‌రెడ్డి ఆదివారం తెలిపారు. ఈ నెల 21న మున్సిపాలిటీలోని 1, 2, 8, 9వ వార్డులు, 22న 3, 4, 10, 11 వార్డులు, 23న 5, 6, 12, 13వార్డులు, 24న 7, 8, 14, 15 వార్డుల్లో సభలు నిర్వహించనున్నట్లు తెలిపారు. లబ్ధిదారులందరూ వార్డు సభలకు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

ద్విచక్ర వాహనదారులు నిబంధనలు పాటించాలి



కోదాడరూరల్ : వాహనదారులకు అవగాహన కల్పిస్తున్న ట్రాఫిక్ ఎస్‌ఐ

కోదాడరూరల్ : ద్విచక్ర వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్ సూచించారు. ఆదివారం పట్టణంలో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా ద్విచక్ర వాహనదారులకు ట్రిపుల్ డ్రైవింగ్‌పై అవగాహన కలిగించి మాట్లాడారు. ట్రిపుల్ డ్రైవింగ్‌తో ప్రమాదాలు చోటు చేసుకొనే అవకాశం ఉందని, తల్లిదండ్రులు మైనర్‌లు అయిన తమ పిల్లలకు బైక్‌లు ఇవ్వద్దన్నారు. నిబంధనలు పాటించని వాహనదారులపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఎస్ఐ వెంకటేశ్వర్లు, హెడ్ కానిస్టేబుల్ సమ్మద్, సిబ్బంది, వాహనదారులు ఉన్నారు.

హెల్మెట్ లేకుండా ప్రయాణం చేయెుద్దు

నడిగూడెం : ద్విచక్రవాహనదారులు హెల్మెట్ లేకుండా ప్రయాణం చేయొద్దని ఎస్ఐ జి.అజయ్‌కుమార్ కోరారు. ఆదివారం మండల కేంద్రంలోని స్థానిక బస్టాండ్ సెంటర్‌లో నిర్వహించిన రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా ద్విచక్ర వాహనదారులకు అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడారు. మైనర్లకు వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవన్నారు. కార్యక్రమంలో పలువురు పోలీసు సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

సీసీరోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన

మోతె : మండల పరిధిలోని మామిళ్లగూడెం, విభళాపురం, రాంపురం గ్రామాల్లో ఆదివారం ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో చేపట్టనున్న సీసీరోడ్డు నిర్మాణ పనులకు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కీసర సంతోష్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల మాజీ అధ్యక్షుడు గట్టికొప్పుల వీరారెడ్డి, అధికారులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రాష్ట్ర అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

● మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



మఠంపల్లి : రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పక్కన కలెక్టర్

మఠంపల్లి : రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖా మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని చౌటపల్లి వద్ద చౌటపల్లి –మేళ్లచెరువు 6కిలోమీటర్లు డబుల్ రోడ్డు పనులకు ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. తన 30ఏళ్ల రాజకీయ జీవితంలో మఠంపల్లి, మేళ్లచెరువు మండలాల ప్రజలు, ప్రాంతంతో ప్రత్యేక అనుబంధం కలిగి ఉన్నాని, ఇప్పుడు రెండు మండలాలకు అనుసంధానంగా రూ.10కోట్లతో మఠంపల్లి మండలం నుంచి మేళ్లచెరువు మండల కేంద్రానికి డబుల్ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. అంతేగాక ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు సరిహద్దుగా ఉన్న ఈ ప్రాంతం నుంచి ఆంధ్రా ప్రాంతానికి వ్యాపార, వాణిజ్య సంబంధాలు మరింత మెరుగు పడేందుకు గాను హుజూర్‌నగర్ నుంచి మట్టపల్లికి రూ.80కోట్లతో 25కిమీ దూరం రోడ్డు వెడల్పుకు నిధులు మంజూరు చేసి శంకుస్థాపన జరిగిందన్నారు. అనంతరం కలెక్టర్ తేజస్‌నంద లాల్ పవార్ మాట్లాడారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందజేస్తామన్నారు. ముఖ్యంగా ఇందిరమ్మ ఇండ్లు, రేషన్‌కార్డులు, ఆత్మీయ భరోసా లాంటి పథకాలు నిరంతర ప్రక్రియ అని ఇది ఒక్కరోజుతో పూర్తికాదన్నారు. ఎప్పుడైనా పథకాలకు అర్హులు దరఖాస్తులు చేసుకోవచ్చన్నారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ సింగారపు అరుణాసైదులు, దేవాలయ కమిటీ చైర్మన్ సింగారపు సైదులు, నాయకులు శివారెడ్డి, మంజీనాయక్, మాజీ ఎంపీపీ గూడెపు శ్రీను, కిషోర్‌రెడ్డి, బాబు, భాస్కర్‌నాయక్, కె.రామిరెడ్డి, సీతారామిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, జహంగీర్, పెదరాం రెడ్డి, సోమయ్య, వెంకటప్పయ్య, లింగయ్యయాదవ్, ఆర్అండ్‌బీ, రెవెన్యూ, పంచాయతీరాజ్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

విద్య, వైద్యం, విద్యుత్ రంగాలలో ప్రభుత్వం ముందంజ



హుజూర్‌నగర్‌రూరల్ : సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

హుజూర్‌నగర్‌రూరల్ : రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం విద్య, వైద్యం, విద్యుత్‌తో పాటు అన్ని రంగాలలో ముందంజలో వెళ్తుందని రాష్ట్ర భారీ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని లింగగిరి నుంచి కల్మల్‌చెరువు వరకు రూ.26కోట్లు, అమరవరం నుంచి అలింగాపురం వరకు రూ.23కోట్లతో డబుల్ రోడ్డు నిర్మాణ పనులకు కలెక్టర్ తేజస్‌నందులాల్ పవర్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం మంత్రి మాట్లాడారు. పట్టణంలోని రామస్వామి గట్టు వద్ద నిర్మిస్తున్న మోడల్‌కాలనీలో అర్హులైన నిరుపేదలకు పట్టణంతో పాటు మండలవాసులకు అవకాశం కల్పిస్తామని అన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఎక్కడైనా సింగిల్ రోడ్డు ఉండకూడదని, అన్ని గ్రామాలకు డబుల్ రోడ్డుగా మార్చి ప్రజలకు సౌకర్యవంతంగా చేయాలన్నదే తన ధ్యేయమన్నారు. కార్యక్రమంలో ఆర్డీఓ శ్రీనివాసులు, తహసీల్దార్ నాగార్జునరెడ్డి, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండీ నిజాముద్దీన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అరుణ్‌కుమార్ దేశ్‌ముఖ్, మాజీ ఎంపీపీలు పైడిమర్రి రంగనాథ్, గూడెపు శ్రీనివాస్, మాజీ జెడ్పీటీసీ పెండెం శ్రీనివాస్, షేక్ చాంద్‌మియా, విజయలక్ష్మి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

హామీల అమలులో ప్రభుత్వం విఫలం



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

కోదాడ : మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సరం కాలంలోనే ఇచ్చిన హామీలను అమలు చేయలేక చేతులెత్తేసిందని, ఆ పార్టీ వైఫల్యాలను బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు ప్రజల్లోకి తీసుకెళ్లి మళ్లీ కేసీఆర్‌ను సీఎంను చేయడానికి కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ కోరారు. ఆదివారం పట్టణంలోని ఆయన నివాసంలో జరిగిన ఆ పార్టీ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. తెలంగాణకు బీఆర్ఎస్ పార్టీయే శ్రీరామరక్ష అని అన్నారు. కాంగ్రెస్ నాయకులు తాము తిరిగి అధికారలోకి రాలేమని అందినకాడికి దోచుకుంటున్నారని అన్నారు. సమావేశంలో పార్టీపట్టణ అధ్యక్షుడు ఎస్‌కె.నయీం, గట్ల కోటేశ్వరరావు, కందుల చంద్రశేఖర్, మేదర లలిత, మామిడి రామారావు, సాధిక్, చింతల నాగేశ్వరరావు, లింగయ్య, సంపెట ఉపేందర్, కర్ల సుందర్‌బాబు, కాసాని మల్లయ్య, ఇమ్రాన్‌ఖాన్, బత్తుల ఉపేందర్, చీమ శ్రీను, రహీం, అబ్బు, ఆరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

సాగునీరు అందించాలని వినతి



మంత్రికి వినతిపత్రం అందిస్తున్న రైతులు

మోతె : చివరి ఆయకట్టు ప్రాంతమైన మోతె, నడిగూడెం, మునగాల మండలాల్లోని భూములకు ఎస్సారెస్పీ కాల్వలు 22ఎల్, 36ఎల్ ద్వారా సాగు నీరు అందించాలని హుజూర్‌నగర్, పాలకవీడు మండలాల్లో లిఫ్ట్ ఇరిగేషన్ ప్రారంభోత్సవానికి హాజరైన రాష్ట్ర నీటిపారుదల శాఖా మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డికి ఆదివారం ఆయా మండలాలకు చెందిన రైతులు వినతిపత్రం అందజేశారు. సుమారు 20కిలోమీటర్ల దూరంలో ఎగువ నుంచి వచ్చిన సాగునీరు దిగువ మూడు మండలాలకు అందడం లేదని తమకు తీవ్ర అన్యాయం జరుగుతుందని రైతులు మంత్రి ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారుల సహకారంతో పర్యవేక్షణతో నీరు దిగువకు చేరేందుకు మంత్రి అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని రైతులు కోరారు. నడిగూడెం మండలంలో రామచంద్రాపురం గ్రామంలోని మూసీ బ్యాక్‌వాటర్ దగ్గర నుంచి ఎస్సారెస్పీ మెయిన్ కాల్వ అడివెంల, తిమ్మాపురం గ్రామం వరకు సుమారుగా 4కిలోమీటర్లు వాటర్ పంపింగ్‌తో మోతె, నడిగూడెం, చివ్వెంల, ఆత్మకూర్(ఎస్), పెన్‌పహాడ్ మండలాల పరిధిలో వ్యవసాయ భూములకు నీటిని అందించడానికి వీలుంటుందని రైతులు మంత్రికి ఇచ్చిన వినతిలో తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ కిసాన్ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ ముదిరెడ్డి మధుసూదన్‌రెడ్డి, అరుణమ్మ, గొని గోపాల్, నాయకులు, రైతులు పాల్గొన్నారు.

దొడ్డా నర్సయ్యను ఆదర్శంగా తీసుకోవాలి



చిలుకూరు : గ్రంథాలయంలో నర్సయ్య చిత్రపటానికి పూలమాల వేస్తున్న నాయకులు



హుజూర్‌నగర్ : దొడ్డా నర్సయ్య చిత్రపటానికి పూలమాల వేసి జోహార్లు అర్పిస్తున్న నాయకులు

చిలుకూరు : మండల కేంద్రంలోని బాపూజీ శాఖా గ్రంథాలయంలో హుజూర్‌నగర్ మాజీ ఎమ్మెల్యే దొడ్డా నర్సయ్య వర్ధంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పలువురు మాట్లాడారు. చిలుకూరులో గ్రంథాలయం ఏర్పాటుకు దొడ్డా నర్సయ్య చేసిన సేవలను కొనియాడారు. అలాంటి మహనీయులను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దొడ్డా సురేష్‌బాబు, గ్రంథాలయం అధ్యక్షుడు గరిణె శేషగిరిరావు, మాజీ అధ్యక్షుడు అంబాల వెంకటి, మాజీ కార్యదర్శి పిల్లుట్ల కృష్ణయ్య, అఖిలపక్ష నాయకులు, గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

దొడ్డా నర్సయ్య ఆశయ సాధనకు కృషిచేయాలి

హుజూర్‌నగర్ : కమ్యూనిస్టు యోధులు దొడ్డా నర్సయ్య ఆశయ సాధనకు కృషిచేయాలని సీపీఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు యల్లావుల రాములు అన్నారు. ఆదివారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో అనుమాల లింగయ్య భవన్‌లో దొడ్డా నర్సయ్య వర్ధంతిని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి జోహార్లు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడారు. దొరలు జమీందారులు, జాకీర్దారులకు వ్యతిరేకంగా జరిగిన తెలంగాణ సాయుధ పోరాటంలో దళ కమాండర్‌గా నిలబడి పేద ప్రజల పక్షాన పోరాడిన నేత దొడ్డా నర్సయ్య అని కొనియాడారు. ఆయన ఆశయ సాధనకు పార్టీ కార్యకర్తలు అందరూ పునరంకితం కావాలని కోరారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గుండు వెంకటేశ్వర్లు, పోకల వెంకటేశ్వర్లు, దేవరం మల్లేశ్వరి, జిల్లా సమితి సభ్యులు యల్లావుల రమేష్, దొంతగాని సత్యనారాయణ, జడ శ్రీనివాస్, నాయకులు మామిడి వెంకయ్య, జడ వెంకన్న, బత్తిన మల్లయ్య, గోధుమల ఈశ్వరాచారి, వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ స్థాయిలో వాసవీ క్లబ్ ముందంజ



ప్రమాణస్వీకారం చేస్తున్న నూతన కార్యవర్గ సభ్యులు

నేరేడుచర్ల : సమాజంలో అన్ని వర్గాల ప్రజలకు పలు రకాలుగా సేవలు అందిస్తూ అంతర్జాతీయ స్థాయిలో వాసవీ క్లబ్ ముందంజలో ఉంటూ పరుగులు తీస్తుందని, వాసవీ క్లబ్ సేవే లక్ష్యంగా, ప్రేమే మార్గంగా ముందుకు వెళ్తుందని వాసవీ క్లబ్ అంతర్జాతీయ కార్యదర్శి సూర్యప్రకాశ్ అన్నారు. ఆదివారం మండలంలోని సోమప్ప దేవాలయంలో వాసవీ క్లబ్ క్యాబినేట్ టీంఆర్‌సీ, ఆర్ఎస్, ఐపీసీ, డీఐ, డీపీఓ, డీసీ, వాసవీ క్లబ్‌ల ప్రమాణస్వీకార మహోత్సవంలో జిల్లా క్లబ్ గవర్నర్ రాచకొండ విజయలక్ష్మితో పాటు ఆయన పాల్గొని మాట్లాడారు. వాసవీ క్లబ్ క్యాబినేట్, టీమ్, క్లబ్‌ల కార్యవర్గాలు సంవత్సరం వరకు పదవీకాలాన్ని నిబద్ధతతో సేవా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. గిన్నిస్ బుక్ రికార్డుల్లో నమోదయ్యే విధంగా క్లబ్‌లు సేవలు అందించాలన్నారు. హైదరాబాద్‌లో రూ.5కోట్లతో బాలికల సంరక్షణ కోసం భవనం నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. త్వరలో స్వర్ణగిరి మందింలో 108 మందికి షష్టిపూర్తి కార్యక్రమాన్ని చేపట్టాలని నిర్ణయించామన్నారు. స్వయం ఉపాధి పథకం కింద నెల రోజుల పాటు ప్రత్యేకంగా శిక్షణ ఇచ్చి రూ.50వేల వరకు ఆర్థికసాయం అందించనున్నామని అన్నారు. పని చేయని వాసవీ క్లబ్‌లను తిరిగి పునఃరుద్ధరణకు కంకణ బద్దులు కావాలన్నారు. పెండింగ్‌లో ఉన్న వాసవీ క్లబ్‌కు సురక్ష పథకం కింద రూ.20కోట్లను మే నెలలో పంపిణీ చేయనున్నామన్నారు. కార్యక్రమంలో క్లబ్ క్యాబినెట్ సెక్రటరీ బిక్కుమల్ల కృష్ణ, వెంపటి హరినాథ్, కోటగిరి రామకృష్ణ, వంగవీటి గురుమూర్తి, రాచర్ల కమలాకర్, గరిణె అరుణకుమారి, కందిబండ శ్రీనివాస్‌రావు, రాచకొండ శ్రీనివాస్‌రావు, కందిబండ వాసంతి, వీరవల్లి శ్రీలత, కొత్త లక్ష్మణ్, లక్ష్మీనర్సింహారావు, ఈగ శ్రీనివాస్‌రావు, గరిణె జ్యోతి, చెరుకు కవిత, ఆలయ కమిటీ చైర్మన్ చిత్తలూరి సత్యనారాయణ తదితరులున్నారు.

భూముల సర్వేను వేగవంతం చేయాలి



ఎస్‌ఎంపేటలో నిర్వహిస్తున్న సర్వేను పరిశీలిస్తున్న ఆర్డీఓ సూర్యనారాయణ

మునగాల : తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతుభరోసా పథకం అమలులో భాగంగా సాగుకు యోగ్యం కాని భూముల సర్వేను వేగవంతం చేయాలని కోదాడ ఆర్డీఓ సూర్యనారాయణ సిబ్బందిని ఆదేశించారు. ఇందులో భాగంగా ఆయన ఆదివారం మండలంలోని ఎస్ఎంపేటలో నిర్వహించిన సర్వేలో పాల్గొని సిబ్బందికి సూచనలు, సలహాలు అందజేశారు. మండలంలోని ముకుందాపురం, మునగాల, ఎస్ఎంపేట, ఈదులవాగుతండా గ్రామాలలో రెవెన్యూ, వ్యవసాయ శాఖ సిబ్బంది, గ్రామపంచాయతీ కార్యదర్శుల బృందం సర్వే నిర్వహించినట్లు తహసీల్దార్ వి.ఆంజనేయులు తెలిపారు. ఈ సర్వేలో మండల వ్యవసాయాధికారి బుంగా రాజు, వ్యవసాయ విస్తరణాధికారులు, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీలక్ష్మీతిరుపతమ్మ మండల పూజ



నగర సంకీర్తనలో పాల్గొన్న స్వాములు, భక్తులు

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని లింగగిరిలో గల లక్ష్మీతిరుపతమ్మ మండల పూజా కార్యక్రమాన్ని దీక్షాస్వాముల ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని కనకదుర్గా దేవాలయంలో గురుస్వామి జగిని మట్టపల్లి ఆధ్వర్యంలో ఉదయం సుప్రభాతసేవ, ఆరాధన, గణపతిపూజ, నగర సంకీర్తనతో గ్రామంలో శ్రీగోపయ్య తిరపతమ్మ స్వామివార్ల ఊరేగింపు, మంగళహారతి అనంతరం తీర్థప్రాద వితరణ కార్యక్రమాలను నిర్వహించారు. తదనంతరం దాత ఎన్ఆర్ఐ యలమంచిలి శ్రీనివాస్‌చౌదరి యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ వల్లభనేని విజయలక్ష్మి, ఉప్పతల నగేష్, మహేష్, అంజయ్య, నగేష్, సైదులు, గ్రామపెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

శాస్త్రోక్తంగా నిత్యకల్యాణం



కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

మఠంపల్లి: మట్టపల్లి క్షేత్రంలో ఆదివారం శ్రీరాజ్యలక్ష్మీచెంచులక్ష్మీ సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకల్యాణాన్ని అర్చకులు వేదమంత్రాల నడుమ శాస్త్రోక్తంగా నిర్వహించారు. ముందుగా ఆలయంలో సుప్రభాతసేవ, నిత్యహోమం, పంచామృతాభిషేకం, అర్చనలు నిర్వహించారు. అనంతరం స్వామి అమ్మవార్లను నూతన పట్టు వస్త్రాలతో వధూవరులుగా అలంకరించి ఎదుర్కోలు మహోత్సవం చేపట్టారు. ఆ తర్వాత కల్యాణతంతు పూర్తిచేసి శ్రీస్వామి అమ్మవార్లను గరుడ వాహనంపై ఆలయ తిరుమాడ వీధుల్లో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, ఈఓ నవీన్‌కుమార్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, నరసింహాచార్యులు, లక్ష్మీనరసింహమూర్తి, ఫణిభూషణ మంగాచార్యులు, ఆంజనేయాచార్యులు, భక్తులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై పోరు ఉధృతం



సమావేశంలో మాట్లాడుతున్న మల్లు నాగార్జున్‌రెడ్డి

చిలుకూరు : ప్రజా సమస్యలపై పోరాటాలు ఉధృతం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి అన్నారు. శనివారం రాత్రి మండలంలోని కొండాపురంలో ప్రజానాట్య మండలి ముగింపు సభకు ఆయన హాజరై మాట్లాడారు. ఆరు గ్యారంటీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందన్నారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, ములకలపల్లి రాములు, మండల కార్యదర్శి నాగేటి రాములు, నాయకులు జె.నరసింహారావు, బుర్రి శ్రీరాములు, బుడిగెం రామారావు, వీరస్వామి, కోటేశ్వరరావు, జయరాజు, ముత్యాలు, స్వరాజ్యం, నాగరాజు, ప్రజానాట్య మండలి జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బచ్చలకూర రాంబాబు, వేల్పుల వెంకన్న, వీరమల్లయ్య, గట్టు లింగయ్య పాల్గొన్నారు.

వ్యవసాయ మార్కెట్ అభివృద్ధికి కృషిచేయాలి



చైర్‌పర్సన్, వైస్ చైర్మన్‌గా ఎన్నికైన తిరపతమ్మ, బషీర్‌లను సన్మానిస్తున్న ఏర్నేని బాబు

కోదాడ/కోదాడరూరల్ : కోదాడ వ్యవసాయ మార్కెట్ అభివృద్ధికి నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు కృషి చేయాలని మాజీ సర్పంచ్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఏర్నేని వెంకటరత్నంబాబు అన్నారు. ఆదివారం పట్టణంలోని ఆయన నివాసంలో మార్కెట్ కమిటీ నూతన చైర్‌పర్సన్, వైస్‌చైర్మన్‌గా ఎన్నికైన ఏపూరి తిరపతమ్మ సుధీర్, ఎస్‌కె.బషీర్‌ను సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడారు. పార్టీలో కష్టపడి పనిచేసిన నాయకులు, కార్యకర్తలకు గుర్తింపు ఉంటుందని అనడానికి మార్కెట్ కమిటీ నియామకమే ఉదాహరణ అన్నారు. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతిరెడ్డిల సహకారంతో మార్కెట్‌తో పాటు నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకుందామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ వైస్‌చైర్మన్ ఎస్‌కె.జబ్బార్, మున్సిపల్ వైస్‌చైర్మన్ కందుల కోటేశ్వరరావు, వంటిపులి వెంకటేష్, చింతలపాటి శ్రీనివాస్, రావెళ్ల కృష్ణారావు, మందలపు శేషు, చందు నాగేశ్వరరావు, నలజాల శ్రీనివాస్, నెమ్మాది దేవమణి, ప్రకాష్‌బాబు, కౌన్సిలర్‌లు తదితరులు ఉన్నారు.

విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలి



విద్యార్థులకు వాలీబాల్స్ అందజేస్తున్న లక్ష్మీనారాయణరెడ్డి, బషీర్

కోదాడరూరల్ : విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని టీపీసీసీ సభ్యుడు సీహెచ్.లక్ష్మీనారాయణరెడ్డి, మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ ఎస్‌కె.బషీర్ అన్నారు. ఆదివారం పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో స్థానిక ఎస్ఆర్ఎస్ ఐటీఐ కళాశాల మేనేజ్‌మెంట్ అందజేసిన ఐదు వాలీబాల్స్‌ను క్రీడాకారులకు అందజేసి వారు మాట్లాడారు. విద్యార్థులను క్రీడల్లో ప్రొత్సహించేందుకు దాతలు ముందుకు రావడం అభినందనీయమన్నారు. అదే విధంగా ఇటీవల జరిగిన సౌత్‌జోన్ వాలీబాల్ పోటీల్లో మహాత్మగాంధీ యూనివర్సిటీ నుంచి ప్రాతినిధ్యం వహించిన సాయిరాజ్, శ్యాంను అభినందించారు. కార్యక్రమంలో ఎంఈఓ సలీంషరీఫ్, ఎస్ఆర్ఎస్ కళాశాల ప్రిన్సిపల్ వేణుగోపాల్, కోచ్ జూలూరు వీరభద్రం, చెరుకు అశోక్, విష్ణువర్ధన్‌రావు, కె.వెంకటేశ్వర్లు, ఖలీద్, మంద శ్రీనివాసరావు, సూర్యనారాయణరావు, పి.కళ్యాణ్ తదితరులు ఉన్నారు.


సామాజిక సేవ చేయడం అభినందనీయం



వృద్ధాశ్రమంలో అన్నదానం నిర్వహిస్తున్న దాతలు

మునగాల : రిటైర్డ్ ఉద్యోగులు సామాజిక సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రావెళ్ల సీతరామయ్య అన్నారు. ఆదివారం మండలంలోని ముకుందాపురం శివారులో గల ఇందిర అనాథ వృద్ధాశ్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు నాగిరెడ్డి సుదర్శన్‌రెడ్డి–అరుణ దంపతుల కుమారుడు సునీల్‌కుమార్ పుట్టినరోజు సందర్భంగా వృద్ధులకు అన్నదాన వితరణ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి సీతరామయ్య ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. విశ్రాంత ఉద్యోగులు సేవా కార్యక్రమాలలో ముందుండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లు రాంబాబు, సీనియర్ సిటిజన్స్ సంక్షేమ సంఘం కోదాడ డివిజన్ అధ్యక్షుడు గడ్డం నర్సయ్య, సంఘం మునగాల మండల శాఖ అధ్యక్షుడు శాఖమూడి అప్పారావు, ఆశ్రమ నిర్వాహకురాలు నాగిరెడ్డి విజయమ్మ తదితరులు పాల్గొన్నారు.

సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి



సమావేశంలో పాల్గొన్న ఎస్ఐ ముత్తయ్య, మున్సిపల్ వైస్‌చైర్మన్ సంపత్‌రెడ్డి తదితరులు

హుజూర్‌నగర్ : పట్టణంలోని ప్రతి వార్డులో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఎస్ఐ ముత్తయ్య అన్నారు. ఆదివారం రాత్రి పట్టణంలోని మూడో వార్డులో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సీసీ కెమెరాలు నేరాల నియంత్రణకు ఉపయోగపడతాయన్నారు. సమావేశంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ కోతి సంపత్‌రెడ్డి, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికులకు వేతనాలు అందించాలి

మేళ్లచెరువు : పంచాయతీ కార్మికులకు వేతనాలు అందించాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు వట్టెపు సైదులు డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించిన కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 5నెలలుగా వేతనాలు అందక పంచాయతీ కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని వెంటనే వారికి వేతనాలు విడుదల చేయాలని కోరారు.

నాణ్యమైన వైద్యం అందించాలి

నడిగూడెం : గ్రామీణ ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలని రూరల్ మెడికల్ ప్రాక్టీస్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకన్నగౌడ్ కోరారు. ఆదివారం మండల కేంద్రంలో ఆ సంఘం మండల అధ్యక్షుడు తాళ్లపల్లి భాస్కర్ అధ్యక్షతన జరిగిన మండల స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజలపై భారం పడకుండా నాణ్యమైన వైద్యం అందించాలన్నారు. సమావేశంలో కార్యదర్శి రవిబాబు, ఉపేందర్, సైదులు, బడేమియా, వీఎల్ఎన్.గౌడ్, నాగభూషణం, తదితరులు పాల్గొన్నారు.

శతాధిక వృద్ధురాలు మృతి



జాల కోటమ్మ (ఫైల్)

మఠంపల్లి : మండలంలోని యాతవాకిల్ల గ్రామానికి చెందిన శతాధిక వృద్ధురాలు జాల కోటమ్మ(102) ఆదివారం అనారోగ్యంతో మృతి చెందారు. ఈ సందర్భంగా గ్రామ మాజీ సర్పంచ్ కోలాహలం కృష్ణంరాజు, బీఆర్ఎస్ మండల బీసీ సెల్ అధ్యక్షుడు ఎల్లావుల నాగయ్యయాదవ్‌తో పాటు పలువురు నాయకులు కోటమ్మ మృతదేహన్ని సందర్శించి నివాళులర్పించారు.